# Department of Anatomy conducts Embryon 2022 - CME cum Workshop on Foundation Day

## ఎయిమ్స్‌లో పరిశోధనలు ముమ్మరం చేయాలి: వికాస్ భాటియా

బీబీనగర్, న్యూస్‌టుడే: ఎయిమ్స్ ఆసుపత్రిలో పరిశోధనలు ముమ్మరం చేయాలని సంచాలకుడు డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన అనాటమి మొదటి వార్షికోత్సవాన్ని సెయింట్‌జాన్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ జార్జ్ సౌజాతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. 'అవలోకన్' కార్యక్రమంలో భాగంగా 'మానవ పిండం శవపరీక్ష' అనే అంశంపై వర్చువల్ పద్ధతిలో ఆన్‌లైన్ సీఎంఈ నిర్వహించారు. పలువురు వైద్యులు పాల్గొని మానవ పిండశాస్త్రంపై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు మృదుల చంద్రుపట్ల, రిమా, గ్లాడ్విన్, షాగన్ అగర్వాల్, హిమబిందు పాల్గొన్నారు.




బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో అనాటమి మొదటి వార్షికోత్సవాల ప్రారంభోత్సవంలో సంచాలకుడు వికాస్ భాటియా, డాక్టర్ జార్జ్ సౌజా, తదితరులు

**Source**: Eenadu **Dated:** 28-01-2022